


Regd.No : AP-03-0000025

# సింహగర్జన


www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 661 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర శనివారం14 ఫిబ్రవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం

## పూర్తి గీతాన్ని ఆలపించాలన్న కేంద్రం నిర్ణయాన్ని స్వాగతించాలి

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి



5

# వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారింది

వైసీపీ హయాంలో రూ.4064.59 కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి నారా లోకేశ్ అన్నారు. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే వీటిపై చర్చించేందుకు రావాలని, తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని హితవు పలికారు. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ముందుగా మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, విపక్ష నేత బొత్స సత్యనారాయణ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అన్న కాంటీన్లు మూసివేయబోమని సభలో చెప్పి మాటతప్పారని, ఇప్పుడు వైసీపీ పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవంటూ నీతులు చెబుతున్నారని అన్నారు.

5



# కుక్కుటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన నాయకులు











పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 13 : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యుడు కొణిదల పవన్ కళ్యాణ్ తరపున శ్రీ రాజారాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవములు సందర్భంగా స్వామివారికి పాదగయ క్షేత్రంలో ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఓదూరి కిషోర్ శుక్రవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద పండితులు మంగళ వాయిద్యాలు నడుమ శుక్రవారం సాయంత్రం 8:30 నిమిషాలకు జరిగే శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణానికి పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు అందరి సమక్షంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, అదేవిధంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అంకురార్పణ చేసి స్వామివారికి అందజేశారు. అనంతరం ఆలయ సహాయ కమిషన్ మరియు కార్యనిర్వహణాధికారి కట్నం జగన్మోహన్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం పాదగయ క్షేత్రంలో కోనేరు పరిశుభ్రత, మహిళలుకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా సామాన్య భక్తులకు ఎక్కడ ఆటంకం కలగకుండా దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. వారం రోజులపాటు నిత్య కళ్యాణం పచ్చ తోరణంల ఈ ఉమా కుక్కటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఉత్సవాలు జరుగుతాయని, దీనికి ప్రతి భక్తులు సహకరించాలని తెలియజేశారు. అదేవిధంగా విఐపి ప్రోటోకాల్ దర్శనం ప్రభుత్వం వారు ఇచ్చిన సమయంలో మాత్రమే దర్శనానికి రావాల్సి ఉంటుందని తద్వారా సామాన్య భక్తులకు ఎక్కడ ఎటువంటి ఆటంకాలు లేకుండా దర్శన భాగ్యం కలిగిస్తుందని తెలియజేశారు. 20 మందితో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, సేవ చేసే ప్రతి ఒక్కరికే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేర్ని నానికి నోటీసులు ఇవ్వండి: - ఏపీ హైకోర్టు

### చంద్రబాబు, పవన్‌లను దూషించిన కేసు

### పేర్ని నాని క్వాష్ పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు నోటీసులు ఇచ్చి విచారించాలని హైకోర్టు ఆదేశం

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లను దూషించిన అంశానికి సంబంధించి మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానిపై మచిలీపట్నం ఇనగుదురుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ ఏపీ హైకోర్టులో పేర్ని నాని క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను నిన్న విచారించిన హైకోర్టు పేర్ని నానికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది. పేర్ని నానిపై నమోదైన కేసులు ఏడేళ్లలోపు శిక్షకు సంబంధించినవేనని... క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 35(3) ప్రకారం ఆయనకు నోటీసులు ఇచ్చి, విచారణ కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది. పేర్ని నాని క్వాష్ పిటిషన్ ను కొట్టివేసింది. తదుపరి విచారణను మార్చి 12వ తేదీకి వాయిదా వేసింది.





# గంగా-జమునీ తహజీబ్, ఆధ్యాత్మిక వారసత్వం - సామాజిక బాధ్యత

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 13 : ఇస్లామిక్ విలువల వెలుగులో భారతీయత, నేటి ఆధునిక భారతీయ సమాజంలో, భిన్నత్వంలో ఏకత్వం అనే సూత్రం అప్పుడప్పుడు కొన్ని సవాళ్లను ఎదుర్కొంటోంది. మత సామరస్యం అనేది కేవలం ఒక రాజకీయ నినాదమో లేదా లౌకికవాద ఆదర్శమో కాదు. భారతీయ ముస్లింలకు, పక్కవారితో కలిసిమెలిసి జీవించడం అనేది ఒక సామాజిక అవసరమే కాదు, అది వారి పవిత్ర గ్రంథాలు బోధించిన ఒక ఆధ్యాత్మిక బాధ్యత కూడా. మతపరమైన విభేదాలను సహజమైనవిగా భావించే ధోరణి పెరుగుతున్న తరుణంలో, మానవ సంబంధాల గురించి ఖురాన్ ఇస్తున్న ఆదేశాలను మనం మరోసారి స్మరించుకోవాలి. మానవ ఐక్యత - దైవిక సంకల్పం ఖురాన్ ప్రకారం మానవాళి అంతా ఒక్కటే. 'సూరా అల్-హుజురాత్'లో పేర్కొన్నట్లుగా, దేవుడు మనుషులందరినీ ఒకే జంట నుండి సృష్టించాడు. మనం వేర్వేరు తెగలుగా, దేశాలుగా విడిపోవడం అనేది ఒకరినొకరు ద్వేషించుకోవడానికి కాదు, ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి మరియు గౌరవించుకోవడానికి ఏర్పడిన ఒక దైవిక ఏర్పాటు. ఈ వైవిధ్యం అనేది సంఘర్షణకు మూలం కాదు, అది ఒక అందమైన సామరస్యానికి పునాది. ఈ విశ్వజనీన సత్యాన్ని విస్మరించి విద్వేషానికి తావివ్వడం అంటే, ఇస్లాం బోధించిన మూల సూత్రాల నుండి దూరమవ్వడమే. పొరుగువారి పట్ల బాధ్యత. ఇస్లామియా సంప్రదాయంలో పొరుగువారికి అత్యున్నత స్థానం ఉంది. "తన పొరుగువాడు ఆకలితో అలమటిస్తుంటే, తాను మాత్రం తృప్తిగా భుజించేవాడు విశ్వాసి కాదు" అని ప్రవక్త ముహమ్మద్ (స) బోధించారు. ఇక్కడ పొరుగువారు అంటే కేవలం ఒకే మతానికి చెందిన వారు అని అర్థం కాదు; కులమతాలకు అతీతంగా మన పక్కన నివసించే ప్రతి మనిషి మన పొరుగువారే. భారతీయ జీవన విధానంలో ఇళ్లు, వాకిళ్లు ఒకదానితో ఒకటి పెనవేసుకొని ఉంటాయి. ఇలాంటి చోట పొరుగువారితో శాంతిగా ఉండటం అనేది ఒక నిరంతర ఆరాధనతో సమానం. భారతదేశంలో ఇస్లాం వ్యాప్తి కేవలం సిద్ధాంతాల ద్వారా జరగలేదు; అది ఇక్కడి సూఫీ సాధువుల ప్రేమ, కరుణ మరియు ఆధ్యాత్మికత ద్వారా సాధ్యమైంది. సూఫీలు బోధించిన 'సుల్-ఎ-కుల్' (అందరితో శాంతి) అనే సూత్రం భారతీయ ఆత్మలో కలిసిపోయింది. వారు స్థానిక



భాషలను, ఆచారాలను గౌరవిస్తూ, ఇక్కడి మట్టి వాసనతో కూడిన ఒక ప్రత్యేకమైన 'భారతీయ ఇస్లాం'ను పెంపొందించారు. దీని ఫలితంగానే 'గంగా-జమునీ తహజీబ్' (సమన్వయ సంస్కృతి) ఉద్భవించింది. ఇది మన సంగీతం, వాస్తుశిల్పం మరియు కవిత్వంలో స్పష్టంగా కనిపిస్తుంది. నేటి ఆవశ్యకత. ప్రస్తుత కాలంలో, బయటి నుంచి వచ్చే విచ్ఛిన్నకర ఆలోచనలు మన మధ్య ఉన్న ఈ సహజమైన బంధాన్ని తెంచడానికి ప్రయత్నిస్తుండవచ్చు. కానీ, మన చరిత్ర మనకు నేర్పిన పాఠం వేరు. ఒక ముస్లిం కళాకారుడు ఆలయ తోరణాలను చెక్కడం, ఒక హిందూ సోదరుడు దర్గాలో ప్రార్థించడం ఈ నేల మీద శతాబ్దాలుగా ఉన్న సహజ దృశ్యాలు. ఖురాన్ బోధించినట్లుగా, "చెడును మంచితనంతో జయించాలి." భారతీయ ముస్లింలు తమ ఆధ్యాత్మిక వారసత్వాన్ని, భారతీయ సంస్కృతిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలి. ఇది కేవలం ఓపిక పట్టడం మాత్రమే కాదు, ఒకరినొకరు మనస్ఫూర్తిగా ఆదరించడం మన పూర్వీకులు అందించిన ఈ శాంతియుత వారసత్వాన్ని కాపాడుకుంటూ, భావి తరాలకు ఒక సామరస్యపూర్వకమైన భారతదేశాన్ని అందించడం మనందరి బాధ్యత.

## ఆ'డది'...!?

నీకు జన్మ ఇచ్చినందుకా ఆ'డది'...!
నీకు తోబుట్టువు అయినందుకా ఆ'డది'...!
నీకు ధర్మపత్ని అయ్యేందుకా ఆ'డది'...!
నీ సర్వ సుఖాలు తీర్చేందుకా ఆ'డది'...!
నీ వంశాన్ని వృద్ధి చేసేందుకా ఆ'డది'...!
నీ చరితను నిలిపేందుకా ఆ'డది'...!
నీ గెలుపు... ఓటముల మధ్య నలిగేందుకా ఆ'డది'...!
నిన్ను నమ్మి వచ్చేందుకా ఆ'డది'...!
నీ పురుష అహంకారం చూపేందుకా ఆ'డది'...!
ఇన్ని చోట్ల అగుపించిన ఆ'డది'... నేటి సమాజంలో ఏ'డది'...?



**- రచన...**
**డా సునీల్ కుమార్ యాండ్ర**
**9966655091**



## ఎక్కడుంది ప్రేమ...!?

అమ్మ నాన్నల మధ్యన అగుపించని "ప్రేమ"
తోబుట్టువులు మధ్య దక్కని "ప్రేమ"
కడదాకా తోడొస్తుందని ఆశించిన "ప్రేమ"
నడిసముద్రంలో వదిలేసిన "ప్రేమ"
ఒకప్పటి పేరు ప్రతిష్టలు ఎరుగని "ప్రేమ"
నవ నాగరికత అనుగుణంగా వెతుకులాడుతున్న "ప్రేమ"
మనకి ఎక్కడ దొరుకుతుంది ఈ స్వచ్ఛమైన "ప్రేమ"

# ప్రేమి కుల దినోత్సవం

తప్పేం లేదు ఒక్కో ఉత్సవానికి ఒక్కో దినం, కన్నవారికి ఒక దినం, తోడబుట్టిన వారికి ఒక దినం, ప్రేమించు వారికి ఒక దినం, పోయాక తద్దినం...

అభివృద్ధి చెందిన నాగరికత అనాలో
లేదా అణగారి పోతున్న సంస్కృతి అనాలో
తెలియడం లేదు
ఒక్కో బంధానికి ఒక్కోరోజు అంటూ ట్యాగ్ లైన్ పెట్టుకున్న మన సాంప్రదాయం ఏ విధంగా పరిణితి చెందిందో కళ్ళకు కనిపిస్తుంది...

పదిహేను ఏళ్లకే ప్రేమలు,పైట మీద పడే వయసు రాక ముందే కాన్పులు, పరదేశ సంస్కృతిని ఆచరిస్తూ మనదేశంలో బహిరంగంగా ప్రేమ ప్రదర్శనలు చేస్తున్న యువత తీరుని ప్రశ్నించే ధైర్యం ప్రభుత్వమే చేయలేక పోతుంది..

అవసరమైతే ప్రేమ కోసం ప్రేమించిన వారిని చంపుతున్నారు, ప్రాణం పోసిన వారిని చంపుతున్నారు, కుల మతాల కోసం, జాతి వర్ణనల కోసం ఒక్కటేమిటి చెప్పుకుంటూ పోతే లేనిపోనివి, పనికిరానివి, క్షణికావేశంలో తీసుకునే ఒక చిన్న నిర్ణయం, జీవితాన్ని భవిష్యత్తుని మార్చేస్తుంది అని తెలియక, ముందు వెనక ఆలోచించక, తల్లిదండ్రులను, చదువును, అన్నిటినీ పక్కన పెట్టి , వయసు రీత్యా వచ్చిన కామ కోరికలకు ప్రేమ అనే ముసుగు వేసి, అవసరాలు తీర్చుకుంటున్నారు, నిండు జీవితాన్ని ప్రేమకు బలి చేస్తున్నారు...

దేనికోసం ఈ ప్రేమ
నరాలను ఉత్తేజపరిచే కోరికలను తీర్చుకోవడానికా..!?
ప్రేమ అనే రెండు పదాలతో రెండు జీవితాలనే కాదు రెండు కుటుంబాలను, పరువు ప్రతిష్టలను నడిరోడ్డుపై పెట్టడానికా..!?
కడదాకా తోడుస్తుందని నమ్మకంతో చేయి చేయి కలిపితే, వాంఛ తీరినాక నమ్మకం లేక వదిలేస్తున్న ప్రేమ దేనికి ..??
ఒళ్ళు కొవ్వెక్కి చేస్తున్న ఐదు నిమిషాల పని కోసం మరో జీవికి ప్రాణం పోసి పురిటిలోనే హతమార్చే, చెదపురుగుల లాంటి మీ మనసుకి మాతృత్వం విలువ తెలుసా..!?
కళ్ళు మూసుకుపోయిన మీ కామానికి జీవితం విలువ అసలు తెలుస్తుందా..!?

దేనికోసం ఈ ప్రేమ
ఏమి సాధించడం కోసం ఈ ప్రేమ..
అసలు ప్రేమంటే ఏమిటి
ఒకరి కోసం ఒకరు వదులుకోవడమా
లేక అందరిని ఒప్పించి దక్కించుకోవడమా...
ఎంత దూరంలో ఉన్నా మనసులో ప్రేమ ఉండాలి అంటారు...
ఆ మనిషిని కలుసుకునే సమయం కోసం వేచి చూడాలి అంటారు...
ఆ మనిషిని దక్కించుకోవడానికి ఎంతో మందిని ఒప్పించాలి, ఒక్కసారి చేయి పట్టుకున్నాక, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా చేయి విడువక నడవాలి...
ఇది కదా ప్రేమంటే
ఇలాంటి ప్రేమ నిజంగా ఉంటే
ఇలాంటి ప్రేమ నిజంగా దొరికితే
జీవితం ధన్యమే...




## గంగానమ్మపేట , పద్మశాలిపేట పట్టణఆరోగ్యకేంద్రంల నందు మలేరియా నివేదికలు పరిశీలన :

**-పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్**

గుంటూరు జిల్లా ఇన్చార్జి తెనాలి
తెనాలి గంగానమ్మపేట , పద్మశాలిపేట పట్టణఆరోగ్యకేంద్రం నందు ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తల సంవత్సర నివేదికలను పరిశీలించి సలహాలు , సూచనలు చేయడం జరిగినదని సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ తెలియజేశారు. పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి , డాక్టర్ దివి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. క్షేత్రస్థాయిలో ఇంటింటి తిరుగుతూ కీటక జనిత వ్యాధులపై విస్తృత ప్రచారం చేయాలని ,నీటి నిల్వలు లేకుండా చూడాలని, దోమలవలన వచ్చే వ్యాధులపై మలేరియా , పైలేరియా , చికెన్ గున్యా , డెంగ్యూ , మెదడువాపు వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించాలని యుఎల్ బి ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ దీపాల శ్రీనివాసరావు, హెల్త్ విజిటర్స్, హెల్త్అసిస్టెంట్స్ , ఏఎన్ఎం , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఓ ఆర్టీసీ కండక్టర్ స్వీయ ఆవేదనాక్షరాలు....!!! (స్వగతం)



కవితా శీర్షిక :

నేనొక ఆర్టీసీ కండక్టర్ ను

నేను కూడా కొద్దో గొప్పో చదివాను,
కానీ ప్రతి ఉదయం లక్షల మందిని ఉన్నత
విద్యకోసం వారి వారి విద్యాలయాలకు,
ఉద్యోగాలకు సమయానికి పంపాలనే తాపత్రయం
నాది... ఎందుకంటే
నేనొక ఆర్టీసీ కండక్టర్ ను...,

ప్రతిరోజు వందలమందితో మాట్లాడి ఒక్కొక్కరిది
ఒక్కో రకమైన మనస్తత్వం ఉన్నా,అందరిని
సమన్వయం చేసుకొని వారి గమ్యస్థానాలకు చేర్చే
ఓర్పు నేర్పు నాది... ఎందుకంటే
నేనొక ఆర్టీసీ కండక్టర్ ను...

ఇంట్లో ఎన్ని సమస్యలున్నా ఒంట్లో సమస్యలు
పట్టిపీడిస్తూ సత్తువ లేకుండ చేస్తున్నా, బిచ్చగాడు
భుజానికి జోలె వేసుకొని అడుక్కున్నట్లుగా, క్యాష్
బ్యాగ్ వేసుకొని టికెట్ల రూపంలో ఒక్కొక్కరి దగ్గర
అడుక్కొని తెచ్చి మొత్తం జమ చేసి ఆ డబ్బులన్నీ
సంస్థలో కట్టి ఈరోజుకు దినదిన గండంగా ఇలా
డ్యూటీ అయిపోయిందబ్బా...
హమ్మయ్యా...అనుకుంటాను ఎందుకంటే.....
నేనొక ఆర్టీసీ కండక్టర్ ను...

నా పిల్లల భవిష్యత్ కోసం పైసా పైసా పోగు
చేస్తూ, నైట్ అవుట్ నరకంలా.. ఉన్నా...వీ+దీూ
మూసి కాలువ పక్కన బస్సు ఆపి ఏదో ఒక సీటు
పైనే.. పక్క వాల్చి, జాలిలేని దోమలు నన్ను కుట్టి
రక్తాన్ని పీలుస్తున్నా, నిద్రమత్తులోనే వాటిని
దులుపుకుంటూ నిద్రలేని అహోరాత్రులు వాటితో
సహవాసం చేస్తా... ఎందుకంటే
నేనొక ఆర్టీసీ కండక్టర్ ను...

లోకమంతా దసరా, దీపావళి సంక్రాంతి ఉగాది
అంటూ ఆనందంగా జరుపుకుంటుశీటే,పండగ
పూట ఇంట్లో నాన్న లేడు ఎందుకమ్మా ? అని
అడిగే ఆ పిల్లలకు తెలియదు,మీ నాన్న పండగ
పూట డ్యూటీ చేస్తూ టికెట్లు ఇవ్వకుంటే, బస్సులు
నడవవని లక్షల కుటుంబాలకు పండగ
ఉండదని....ఎందుకంటే
నేనొక ఆర్టీసీ కండక్టర్ ను....

ఎండాకాలం వేడి ఎంత ఉన్నా, ఆ రేకు బస్సులో
రేకుల గలగల చప్పుడులో నేనొక రేకునై,10,20,
రూ"ల టికెట్ కు100,500, నోటు ఇస్తే, ఎన్నో
అవాకులు చివాకులు పడుతూ టికెట్ డబ్బులు
పోను మిగతా చిల్లర ఇస్తూ, ప్రస్తుత మహాలక్ష్మి
పథకంతో రద్దీగా ఉన్న,ఈ జన సందోహం మధ్య
చిట్టెలుకలా దూరిపోతూ....ఎండకు ఆ చెమటలతో
యూనిఫామ్ ఉప్పూరిపోతున్నా, వాటర్ బాటిల్
లోని నీళ్లు ఉడుకుడుకయినా, రాత్రికనీ తెచ్చుకున్న
సద్ది పాచిపోయినా అలాగే కళ్లుమూసుకొని తిని,
లేదా ఒక్కొక్కసారి నీళ్లతోనే కడుపు నింపుకొని
తదుపరి దాదాపు 50 కుటుంబాలను
గమ్యస్థానాలకు చేరుస్తుంటాను.... ఎందుకంటే
నేనొక ఆర్టీసీ కండక్టర్ ను...

డ్రైవర్ గారికి సహకారంగా బయలుదేరేటప్పుడు,
ఆపేటప్పుడు రివర్స్ తీసేటప్పుడు,విజిల్ తో
సంకేతాలిస్తూ,హ్యాండ్ క్యాప్డ్, సీనియర్ సిటిజన్స్,
లేడీస్ రిజర్వేషన్ సీట్లను వాళ్లకి సరిచేస్తూ...బస్సు
ఫెయిల్ అయినప్పుడు ప్రయాణికుల చేత ఎన్నో
తిట్లు తింటూ భరిస్తూ ఓర్పుతో నేర్పుతో
సమాధానం చెబుతూ వేరే బస్సు ఎక్కించి, బస్సు
మళ్ళీ డిపోకు చేరే దాకా బస్సులోనే సహవాసం
చేస్తుంటాను.... ఎందుకంటే
నేనొక ఆర్టీసీ కండక్టర్ ను...

కొందరు మతిభ్రమించిన ప్రయాణికుల నోట
అమ్మనా బూతులు పడుతూ, బస్టాండ్లో బస్సు
పక్కకు ఆపి అదే బస్సులో డ్రైవర్ తో కలిసి
ఇద్దరం తెచ్చుకున్న భోజనాన్ని షేర్ చేసుకుంటూ
నోట్లో ముద్ద పెట్టుకొని కూడా...... కిటికీలోంచి
ప్రయాణికులు సీట్లు వేసుకుంటూ,అడిగే
సమాచారాలకు బదులిస్తుంటాను... ఎందుకంటే
నేనొక ఆర్టీసీ కండక్టర్ ను...

నైటవుట్ డ్యూటీలో డ్రైవర్ నిర్విరామంగా బస్సు
నడుపుతున్నప్పుడు అతడి కళ్ళు నిద్రలోకి
జారుకోకుండా అతనికి దగ్గరగా వెళ్లి ఏదో ఒకటి
మాట్లాడుతూ నిద్రను మైమరిపిస్తూ 'ప్రయాణికులే
మా దేవుళ్ళు' అని సురక్షిత సుఖవంతమైన
ప్రయాణాన్ని ఇస్తూ క్షేమంగా వారి వారి
గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా ముందుకెళు
్తంటాం ఎంతైనా మేమిద్దరం సంస్థకు రెండు కళ్ళం
కదా... ఎందుకంటే
నేనొక ఆర్టీసీ కండక్టర్ ను...

బంధుమిత్రుల శుభ కార్యాలకు కానీ చావులకు
కానీ ఎన్నింటికో హాజరు అవ్వాల్సిన నేను లీవ్
ఇచ్చే పరిస్థితి లేక, భార్యా పిల్లలను పంపించి నేను
గైర్హాజరవుతుంటాను, అటువంటప్పుడు ఆ
బంధుమిత్రులు ఎన్నోసార్లు నువ్వు కండక్టర్ వా
లేక కలెక్టర్ వా అని మొఖం మీదే అన్నప్పుడు
అట్టి వాటిని చిరునవ్వుతో చిదిమేసుకుంటూ
ముందుకెళ్తాను..ఎందుకంటే
నేనొక ఆర్టీసీ కండక్టర్ ను...

కానీ..ఇన్ని చేసిన నాకు...

చికిత్స కోసం ఏడిసిని లీవ్ అడగాలంటే భయం,
ఒకటవ తారీకు జీతం ఆలస్యం అయితే,పిల్లల
చదువుల కోసం శాలరీ కటింగ్ పెట్టి అప్పు తెచ్చిన
బ్యాంకులోన్ నెల నెలా ఈఎంఐలో, పెనాల్టీ
వేస్తారని భయం

ఆర్టీసీ హాస్పిటల్ లో డాక్టర్ ని చూస్తే భయం, హే
ఎందుకయ్యా నీకు ూ×జఖ లీవ్, ూ×జఖ లేదు
ఎం లేదుపో అంటాడేమోనని (అయినా బస్సులో
ఎంతటి సడన్ బ్రేక్ వేసినా తొక్కుకొని నిలబడి
టికెట్లిచ్చేది నేనే కదా, ఆ నొప్పి నాకు మాత్రమే
తెలుసు)

డిపోలా ఆఫీసర్ ఎదురైతే భయం, జూుఖ ఎందుకు
తక్కువైందని అడుగుతారేమోనని, (50 మంది పట్టే
బస్సులో 100,120 మంది ఎక్కి అందులో
మెజారిటీ ప్రయాణికులు స్త్రీశక్తి జీరో టికెట్లే
ఉంటే...జూుఖ ఎక్కడోస్తుందని చెప్పాలనిపిస్తది
కానీ భయం, నోర్ముయ్ అంటారేమోనని)!?

- సేకరణ & కూర్పు :
సాహితీబంధువు డా. ఆళ్ళ నాగేశ్వరరావు (కమల శ్రీ)
తెనాలి.
చరవాణి :7416638823.



# "బాలోత్సవం" గేయానికి నృత్యం చేసిన విద్యార్థినులను అభినందించిన కోట రామ ప్రసాద్

తణుకు, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 13 : విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ, వారి సూచనలు, సలహాల మేరకు విద్యలో ముందుకు సాగాలనీ, ఎన్ని ఆటంకాలు ఎదురైనా విద్యను అభ్యసిస్తూనే ముందుకు నడవాలని "రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ" అవార్డు గ్రహీత, రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు, కోట రామ ప్రసాద్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. తణుకు పట్టణంలోని టి. వేమవరం ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శుక్రవారం ఉదయం జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కడలి వాణి, ముఖ్య అతిథి కోట రామ ప్రసాద్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తణుకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జనవరి 23, 24, 25 తేదీల్లో శ్రీశ్రీ సేవా విజ్ఞాన కేంద్రం వారు నిర్వహించిన బాల బాలికల ప్రతిభాపాటవ ప్రదర్శన కార్యక్రమం "బాలోత్సవం"లో కోట రామ ప్రసాద్ రచించిన ఆహ్వాన గేయం నకు నృత్యం చేసిన విద్యార్థినులు




కె.డి.ఎస్.తన్మయి, యం.సౌమ్య, డి.హరిణి, జి.స్నేహశ్రీ భార్గవి, వి.లాస్యలను ఆ గేయ రచయిత కోట రామ ప్రసాద్ శుక్రవారం ఉదయం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రైటింగ్ కిట్స్, బాలోత్సవం ప్రశంసా పత్రాలు బహూకరించి అభినందించారు. అదేవిధంగా ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ రచించిన బాలోత్సవం గేయానికి నృత్యం చేసిన విద్యార్థినులకు కూడా కోట రామ ప్రసాద్ పెన్నులు, బాలోత్సవం ప్రశంసా పత్రాలు బహూకరించి అభినందించారు. ఈ రెండు




గేయాలకు విద్యార్థినులకు నృత్యంలో శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయిని దంపనబోయిన కుమారి, ప్రోత్సహించిన ప్రిన్సిపాల్ కడలి వాణిలను కోట రామ ప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా కోట రామ ప్రసాద్ ను పాఠశాల ప్రిన్సిపాల్ కడలి వాణి, ఉపాధ్యాయినులు దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. తనకు జరిగిన సన్మానానికి కోట రామ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ నిధి అందని ద్రాక్షేనా????

## -ఎన్నికల హామీపై మహిళలు ఎదురుచూపులు...

రేపల్లె



అధికారంలోకి వస్తే ఆడబిడ్డలకు చేయూత ఇస్తామన్నారు సూపర్ సిక్స్ లో మహిళలకు భరోసా ఇచ్చేలా ఆడబిడ్డ నిధి కీలకమైనది అయితే ఏడాదిన్నరగా ఈ పథకం అమలుపై పాలకులు మేనమేషాలు వేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ పథకం అమలు గురించి ఊసే లేకపోవడంపై మహిళల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతున్నది మహిళా సాధికారిక సాధించడానికి వీలుగా ప్రతి కుటుంబంలో 18 ఏళ్లు నుండి 5 9 సంవత్సరాల లోపు ఉన్న మహిళలకు ప్రతినెల ఆడబిడ్డ నిధి కింద 1500 రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చారు తిరుగులేని మెజార్టీతో పాలన పగ్గాలు చేపట్టిన కూటమినేతలు ఈ పథకం అమలుకు అయ్యే ఖర్చును చూసి పిల్లి మొగ్గలు వేస్తున్నారన్న.. విమర్శలు వస్తున్నాయి గత వైసిపి ప్రభుత్వం వైయస్సార్ చేయూత పథకం పేరుతో డ్వాక్రా సంఘాల్లోని 40 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న మహిళలకు ఏటా 18,750 రూపాయలు చొప్పున నాలుగు విడతలలో 75 వేల రూపాయలు అందించే కార్యక్రమాన్ని చేపట్టింది దీనిని మించిన స్థాయిలో కూటమి పార్టీలు సూపర్ సిక్స్ లో ఆడబిడ్డ నిధి ఇస్తామని హామీ ఇచ్చారు 18 ఏళ్ల ప్రతి మహిళ ఈ పథకం పరిధిలోకి వచ్చే వీలు ఉండటంతో గతంలో చేయూత లబ్ధిదారుల కంటే వీరి సంఖ్య ఇంకో మూడు రెట్లు అధికంగా ఉంటుంది గుంటూరు బాపట్ల పలనాడు జిల్లాల్లో 70 వేల డ్వాక్రా గ్రూపులు ఏడు లక్షల మంది సభ్యులు ఉన్నారు వీరందరూ దాదాపు 18 ఏళ్లు పైబడిన వారే వీరితోపాటు మరింతమంది ఈ పథకం పరిధిలోకి వస్తారు మొత్తంగా చూస్తే 10 లక్షల మంది లబ్ధిదారులు ఉండే అవకాశం ఉందని సమాచారం వీరందరికీ నెలకు 1500 రూపాయలు చొప్పున ఇవ్వాలంటే నెలకు 150 కోట్ల రూపాయలు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది దీని పథకం అమలు చేయడానికి ప్రభుత్వం కాలయాపన చేస్తున్నట్లు తెలుస్తుందని మహిళలు ఆరోపిస్తున్నారు



# సత్యదేవుడ్ని దర్శించుకున్న టిటిడి ఆలయ విశ్రాంత ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు

అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 13 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ విశ్రాంత ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం ఆలయ కార్యనిర్వహణాధికారి వి.త్రినాథరావు, పిఆర్ఓ అనకాపల్లి ప్రసాద్ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేయగా ఈవో త్రినాథరావు శ్రీ స్వామివారి శేష వస్త్రమును, శ్రీ స్వామివారి ప్రసాదమును, శ్రీ స్వామివారి చిత్ర పటమును అందజేశారు. దర్శనం అనంతరం రమణ దీక్షితులు కుటుంబ సభ్యులతో కలసి శ్రీ స్వామివారి సన్నిధిలో జరుగుచున్న కోటి తులసి పూజ మరియు గోశాలను సందర్శించారు

# ఉగాది పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర తెలుగు వెలుగు ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు- 2026ను పురస్కరించుకొని ఉగాది మహానంది పురస్కారం, ఉగాది నటరాజ పురస్కారం, ఉగాది నాట్య మయూరి పురస్కారం, ఉగాది పూర్ణకుంభ పురస్కారం, భారత స్ఫూర్తి కిరీటి పురస్కారం, భారత కీర్తి కిరీటి పురస్కారం, ఉగాది కీర్తి కిరీటి పురస్కారం, ఉగాది స్ఫూర్తి కిరీటి పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఆచార్య, కార్యనిర్వహణ కమిటీ చైర్మన్ అక్క పల్లి యాదగిరి గౌడ్, కో చైర్మన్ కాసుల కిరణ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు బి.రవీంద్ర చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈవెంట్స్ఆర్గనైజర్లు, ఈవెంట్స్ మేనేజర్స్, డ్యాన్స్ మాస్టర్లు, యాంకర్లు, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, వీర బ్రహ్మంగారి కథ కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థల కళాకారులు, వాస్తు, జ్యోతిష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, భక్తి, పురోహితం, యోగా, కరాటే, వ్యవసాయం, మ్యాజిక్, టీవి, నాటక కళాకారులు, డోలక్, హార్మోనియం, భజనకళా, సామాజిక సేవా, క్రీడా, షార్ట్ ఫిలిం, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళా, యువజన సంఘాలు, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, ప్రజాప్రతినిధులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలియజేశారు. ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకునే చివరి తేదీ-:10/03/2026, పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం కరీంనగర్ లో 29వ తేదీ ఆదివారం రోజున జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పూర్తి వివరాలకు ఈ కింది ఫోన్ నెంబర్ సంప్రదించగలరు 9100174351, 9494400158.

# మహిళలు భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలి

పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి (డా. దాకే సింహాచలం), ఫిబ్రవరి 13 : మహిళలు భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలి అని డాక్టర్ దాకే సింహాచలం అన్నారు. ఉప్పాడ కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామంలో పల్లా భవ్య సత్యశ్రీ రజస్వల ఫంక్షన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని, తల్లిదండ్రులకు, కుటుంబానికి, సమాజానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. సభాధ్యక్షుడు పల్లా సుజన కుమార్ మాట్లాడుతూ మహిళలు విద్యలో రాణించి, భవిష్యతు ఉన్నతంగా తీర్చి దిద్దు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దడాల అశోక్ వర్ధన్, పల్లా కన్నారావు, పల్లా నీరజ, డి.ఎ.రాజు, బుర్రా చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బంధువులు, మిత్రులకు విందు ఏర్పాటు చేశారు.




# రైతులకు సాగునీటి సమస్యపై నిరంతరం పోరాడుతా ఎమ్మెల్యే

జగ్గయ్యపేట, సింహగర్జన ప్రతినిధి (లక్ష్మి), ఫిబ్రవరి 13 : సాగునీటి సమస్యపై అసెంబ్లీలో జీరో అవర్‌లో గళం విప్పిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య). జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన బోనకల్లు బ్రాంచ్ కాల్వ కింద వత్సవాయి, వీర్లపాడు, నందిగామ మండలాలకు సంబంధించిన వేలాది ఎకరాల భూములు సాగుపై ఆధారపడి ఉన్నాయి. అయితే ఈ కాల్వ సామర్థ్యం 1350 క్యూసెక్కులు ఉండగా, ప్రస్తుతం కేవలం 900 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేయడంతో బోనకల్లు మండలం దాటాక నీరు ముందుకు వెళ్లడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వత్సవాయి మండలానికి కేవలం 30 క్యూసెక్కులకు మించి నీరు రావడంలేదని, పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో బీబీసీకి పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి, దాములూరు మేజర్‌కు కనీసం 350 క్యూసెక్కుల నీరు అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కీలక సాగునీటి సమస్యను ఆంధ్రప్రదేశ్ శాసనసభలో జీరో అవర్ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) సభ దృష్టికి తీసుకువెళ్లారు. రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను వివరించి, తక్షణమే బోనకల్లు బ్రాంచ్ కాల్వకు పూర్తి స్థాయిలో నీరు విడుదల చేయాలని, దాములూరు మేజర్‌కు 350 క్యూసెక్కుల నీటిని కేటాయించాలని ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడానికి నిరంతరం పోరాడుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



# సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 13 : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి కృష్ణా జిల్లా గన్నవరం వాస్తవ్యులు అత్తలూరి గౌతమ్ కిరణ్, నవ్యశ్రీ దంపతులు రూ.1,00,000/-విరాళమును దేవస్థానం పిఆర్ఓ అనకాపల్లి ప్రసాద్ కు అందజేసి, ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో నవంబర్ 2న తేదీన వారి పిల్లలు దియాంషి మరియు ద్వారక్ ల పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను పిఆర్ఓ అనకాపల్లి ప్రసాద్ అభినందించారు.




# టిట్కో గృహాలు సాధించుకునే వరకు ఐక్యంగా పోరాటం సాగిద్దాం



. సాధన సమితి లీగల్ అడ్వైజర్ నాగాంజనేయులు

రేపల్లె రాయలసీమ వర్షం న్యూస్ ప్రతినిధి 13 0 2 26టిట్కో గృహాలను సాధించుకునే వరకు లబ్ధిదారులు ఐక్యంగా పోరాడాలని టిట్కో ఇళ్ళ సాధన సమితి లీగల్ అడ్వైజర్ పి. నాగాంజనేయులు పిలుపునిచ్చారు. రేపల్లె పురపాలక సంఘ పరిధిలోని టిట్కో గృహాల నిర్మాణ పనులను సత్వరం పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేస్తూ టిట్కో ఇళ్ళ సాధన సమితి ఆధ్వర్యంలో లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని 28 వార్డుల్లో అర్హులైన పేదలకు గృహాలను నిర్మించి ఇచ్చేందుకు గత తొమ్మిది సంవత్సరాల క్రితం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం టిట్కో గృహాలను అందించేందుకు లబ్ధిదారులను ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఎంపికైన లబ్ధిదారులు తమ వాటాదనం చెల్లించాలని అధికారులు ఆదేశాల మేరకు వేలాది రూపాయలు అప్పులు చేసి ప్రభుత్వానికి చెల్లించడం జరిగిందన్నారు. సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆశించిన ప్రతిదారులకు నేటి వరకు గృహాలు పంపిణీ చేయకపోవడంతో నిరాశ చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టిట్కో గృహాలను సాధించుకునే వరకు లబ్ధిదారులు సంఘటితంగా వివిధ రూపాల్లో పోరాటాలు నిర్వహించాలని నాగాంజనేయులు పిలుపునిచ్చారు. సాధన కమిటీ గౌరవ అధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ సుమారు 13 ఎకరాల్లో చేపట్టిన గృహ నిర్మాణ పనులు నిలిచిపోవడంతో ఎనిమిదేళ్లుగా లబ్ధిదారులు అద్దె ఇళ్లల్లో నివాసాలు ఉంటూ అనేక అకచోట్లు పడుతున్నారని ఆవేదన చేశారు. గృహాలు పొందలేక అటు చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక సతమవుతున్న తమకు బ్యాంకు అధికారులు గృహాలపై గత వైసిపి ప్రభుత్వం తీసుకున్న అప్పు చెల్లించాలంటూ నోటీసులు పంపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే గృహ నిర్మాణ పనులను పూర్తిచేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని బాలాజీ కోరారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ సాంబశివరావును కలసి లబ్ధిదారులకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి కార్యదర్శి జానం మురళీకృష్ణ, మధుసూదన శర్మ, కే.సుబ్బారావు, దుర్గ, సుమతి, పద్మావతి, రాజ్యలక్ష్మి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల పేర్లు వెల్లడించిన రామ్‌చరణ్

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 13 : ప్రముఖ నటుడు, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ తన కవల పిల్లల పేర్లను వెల్లడించారు. అబ్బాయి పేరు శివరామ్ అని, అమ్మాయి పేరు అన్విరా దేవి అని తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో రామ్‌చరణ్ ఈ విషయాన్ని పంచుకున్నారు. జనవరి 31న ఉపాసన-రామ్‌చరణ్ దంపతులకు కవలలు జన్మించిన విషయం తెలిసిందే. దీంతో చిరంజీవి ఇంట ఆనందం వెల్లివిరిసింది. అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు చెప్పారు.

# రబీ సీజనుకు సరిపడా యూరియా జిల్లాలో రైతులకు అందుబాటులో ఉంది

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,

బాపట్ల జిల్లా

రబీ సీజను కు సరిపడా యూరియా జిల్లాలో రైతులకు అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి నేటి నుండి రాబోయే 21 రోజుల కు జిల్లా రైతులకు సరిపడా 8017 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవ్వరూ కూడా ఆందోళన చెందవలసిన పని లేదన్నారు. ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1400 మెట్రిక్ టన్నులు రైతు సేవ కేంద్రాలలో 1182 మెట్రిక్ టన్నులు జిల్లా సహకార మార్కెటింగ్ సోసైటీలలో 169 మెట్రిక్ టన్నులు ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల దగ్గర 2053 మెట్రిక్ టన్నులు మార్క్ ఫెడ్ గోదాములలో 2950 మెట్రిక్ టన్నులు. టోకు వ్యాపారుల దగ్గర 261 మెట్రిక్ టన్నులు గోదాములలో 2 మెట్రిక్ టన్నులు ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉంచడం జరిగిందని, 45 కిలోల యూరియా బస్తా కు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.266.50.మాత్రమేనని,ఎవ్వరైనా ఎక్కువ ధరకు మించి విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అప్రకటనలో తెలిపారు.

# టిడిపి రేపల్లె కార్యాలయంలో ప్రజా దర్బార్

రేపల్లె

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ ఏర్పాటు చేసినట్లు మంత్రి సత్య ప్రసాద్ సోదరుడు శివప్రసాద్ తెలిపారు టిడిపి రేపల్లె కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లు శివప్రసాద్ పాల్గొని ప్రజల నుంచి వినదల స్వీకరించారు ప్రజలు ఇచ్చిన అర్జీలను మంత్రి సత్య ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా సాగునీటి సంఘాల చైర్మన్ పి మురళీధర్ రావు టిడిపి నాయకులు సూర్యరాజు జీవి నాగేశ్వరరావు ధర్మతేజ సాయికుమార్ రవిశంకర్ శివ సుబ్రహ్మణ్యం సాయి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సచివాలయ సిబ్బంది తప్పని సరిగా బయోమెట్రిక్ అటెండ్స్ వేయాలి

**-ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో శుభ్రంగా ఉండాలి**

**-పౌర సేవల విషయంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలి.**

**-ప్రజా సానుకూలత వంద శాతం సాధించాలి-జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,**

రేపల్లె



సచివాలయ సిబ్బంది అందరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు చెరుకుపల్లి మండలం అరుంబాక గ్రామంలో ఉన్న సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కలెక్టర్ ముందుగా సచివాలయ సిబ్బంది అందరూ బయోమెట్రిక్ అటెండ్స్ వేశారా లేదని పరిశీలించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ విఆర్ఓ సుబ్బారావు వేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పంచాయతీ పరిధిలో రేషన్ షాపులు ఎన్ని ఉన్నాయి, రేషన్ పంపిణీలో 77% ఉంది ఏ కారణం చేత రేషన్ పంపిణీ వంద శాతం పూర్తి చేయలేకపోవడానికి కారణమేమని వి ఆర్ ఓ ను ప్రశ్నించారు. సచివాలయ సిబ్బందికి ప్రజా సానుకూలతపై పూర్తిగా అవగాహన లేదని ఆర్డీఓను తహాశీల్దార్ ను కలెక్టర్ ప్రశ్నించారు.




Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com

# సమాచార హక్కుచట్టం గురించి క్లుప్తంగా

1. ఇది ఎప్పుడు అమల్లోకి వస్తుంది?
2. ఎవరు కవర్ చేస్తారు?
3. సమాచారం అంటే ఏమిటి?
4. సమాచార హక్కు అంటే ఏమిటి?
5. పాక్షిక బహిర్గతం అనుమతించబడుతుందా?
6. "ప్రజా అధికారం" అంటే ఏమిటి?
7. ఎవరు మినహాయించబడ్డారు?
8. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు (పిఐఓలు) ఎవరు?
9. సమాచారం అభ్యర్థించడానికి అప్లికేషన్ విధానం ఏమిటి?
10. సమాచారం పొందడానికి కాలపరిమితి ఎంత?
11. ఫీజు ఎంత?
12. తిరస్కరణకు కారణం ఏమిటి?
13. బహిర్గతం చేయడానికి ఏమి తెరవలేదు?
14. ౹ా×ూ యొక్క విధులు ఏమిటి?
15. మూడవ పార్టీలు ఎవరు?
16. అప్పీలేట్ అధికారులు ఎవరు?
17. ప్రజా అధికారం యొక్క బాధ్యతలు ఏమిటి?
18. రూల్ మేకింగ్ పవర్ ఎవరికి ఉంది?

1. ఇది ఎప్పుడు అమల్లోకి వస్తుంది?

జ: ఇది అక్టోబర్ 12, 2005 న అమల్లోకి వస్తుంది (2005 జూన్ 15 న ఇది అమల్లోకి 120 వ రోజు). కొన్ని నిబంధనలు తక్షణమే అమల్లోకి వచ్చాయి. ప్రజా అధికారుల బాధ్యతలు ఖి.4 (1)ి, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్స్ మరియు అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్స్ ఖి.5 (1) మరియు 5 (2)ి, కేంద్ర సమాచార కమిషన్ యొక్క రాజ్యాంగం (ా.12 మరియు 13), స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (ా.15 మరియు 16) యొక్క రాజ్యాంగం, ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ ఆర్గనైజేషన్స్ (ా.24) కు చట్టం వర్తించదు మరియు చట్టం యొక్క నిబంధనలను (ా.27 మరియు 28) అమలు చేయడానికి నియమాలను రూపొందించే అధికారం.

2. ఎవరు కవర్ చేస్తారు?

జ: ఈ చట్టం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం మినహా మొత్తం భారతదేశానికి విస్తరించింది. ౹ిఎస్. (12)ి

3. సమాచారం అంటే ఏమిటి?

జ: సమాచారం అంటే రికార్డులు, పత్రాలు, మెమోలు, ఇ–మెయిల్స్, అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్లు, ఆర్డర్లు, లాగ్‌బుక్‌లు, ఒప్పందాలు, నివేదికలు, పేపర్లు, నమూనాలు, నమూనాలు, ఏదైనా ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న డేటా మెటీరియల్‌తో సహా ఏదైనా రూపంలో ఏదైనా పదార్థం మరియు ఏ ప్రైవేట్ సంస్థకు సంబంధించిన సమాచారం, ప్రస్తుతానికి ఏ ఇతర చట్టం ప్రకారం అయినా ప్రజా అధికారం ద్వారా ప్రాప్యత చేయగలదు కాని "ఫైల్ నోటింగ్స్" ఖి.2 (ట)ి ను కలిగి ఉండదు.

4. సమాచార హక్కు అంటే ఏమిటి?

జ: ఇది హక్కును కలిగి ఉంటుంది - 1. రచనలు, పత్రాలు, రికార్డులను పరిశీలించండి. 2. పత్రాలు లేదా రికార్డుల నోట్స్, ఎక్స్‌ట్రాక్ట్స్ లేదా సర్టిఫైడ్ కాపీలు తీసుకోండి. 3. పదార్థం యొక్క ధృవీకరించబడిన నమూనాలను తీసుకోండి. 4. ప్రింట్‌అవుట్‌లు, డిస్కెట్లు, ఫ్లాపీలు, టేపులు, వీడియో క్యాసెట్ల రూపంలో లేదా మరే ఇతర ఎలక్ట్రానిక్ మోడ్‌లో లేదా ప్రింటౌట్‌ల ద్వారా సమాచారాన్ని పొందండి. ఖి.2 (ఝ)ి

5. పాక్షిక బహిర్గతం అనుమతించబడుతుందా?

జ: బహిర్గతం నుండి మినహాయింపు పొందిన మరియు మినహాయింపు సమాచారాన్ని కలిగి ఉన్న ఏ భాగం నుండి సహేతుకంగా విడదీయగల సమాచారం లేని రికార్డులోని ఆ భాగాన్ని మాత్రమే అందించవచ్చు. ౹ిఎస్ .10ి

6. "ప్రజా అధికారం" అంటే ఏమిటి?

జ: దీని అర్థం ఏదైనా అధికారం లేదా శరీరం లేదా స్వయం పాలన యొక్క సంస్థ లేదా స్థాపించబడినది: ఖి.2 (ఫ్)ి లి రాజ్యాంగం ద్వారా లేదా కింద; లి పార్లమెంట్ చేసిన ఇతర చట్టం ద్వారా; లి రాష్ట్ర శాసనసభ చేసిన ఇతర చట్టం ద్వారా; లి జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా లేదా తగిన ప్రభుత్వం చేసిన ఉత్తర్వు ద్వారా. మరియు ఏదైనా- లి బాడీ యాజమాన్యంలోని, నియంత్రిత లేదా గణనీయంగా ఆర్థిక సహాయం చేసిన లి ప్రభుత్వేతర సంస్థకు తగిన ప్రభుత్వం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నిధులు సమకూరుస్తుంది.

7. ఎవరు మినహాయించబడ్డారు?

జ:ఐబి, ఆర్‌అండ్‌డబ్ల్యూ, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, సెంట్రల్ ఎకనామిక్ ఇంటెలిజెన్స్ బ్యూరో, డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్, స్పెషల్ ఫ్రాంటియర్ ఫోర్స్, బిఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్, ఐటిబిపి, సిఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌జి వంటి రెండవ షెడ్యూల్‌లో పేర్కొన్న సెంట్రల్ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ ఏజెన్సీలు , అస్సాం రైఫిల్స్, స్పెషల్ సర్వీస్ బ్యూరో, స్పెషల్ బ్రాంచ్ (సిఐడి), అండమాన్ అండ్ నికోబార్, ది క్రైమ్ బ్రాంచ్–సిఐడి–సిబి, దాద్రా మరియు నగర్ హవేలి మరియు స్పెషల్ బ్రాంచ్, లక్షద్వీప్ పోలీసులు. నోటిఫికేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు పేర్కొన్న ఏజెన్సీలు కూడా మినహాయించబడతాయి. అయితే, మినహాయింపు సంపూర్ణంగా లేదు మరియు అవినీతి ఆరోపణలు మరియు మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన సమాచారాన్ని అందించే బాధ్యత ఈ సంస్థలకు ఉంది. ఇంకా, మానవ హక్కుల మదింపు ఆరోపణలకు సంబంధించిన సమాచారం ఇవ్వవచ్చు కాని కేంద్ర లేదా రాష్ట్ర సమాచార కమిషన్ ఆమోదంతో మాత్రమే. ఖి.24)ి

8. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు (పిఐఓలు) ఎవరు?

జ: ౹ా×ూ లు చట్టం క్రింద సమాచారం కోసం అభ్యర్థించే పౌరులకు సమాచారం అందించడానికి దాని క్రింద ఉన్న అన్ని పరిపాలనా విభాగాలు లేదా కార్యాలయాలలో ప్రభుత్వ అధికారులు నియమించిన అధికారులు. తన లేదా ఆమె విధులను సక్రమంగా నిర్వర్తించడం కోసం౹ా×ూ చేత సహాయం కోరిన ఏ అధికారి అయినా, అన్ని సహాయం అందించాలి మరియు ఈ చట్టం యొక్క నిబంధనల యొక్క ఉల్లంఘనల కోసం, అటువంటి ఇతర అధికారిని౹ా×ూ గా పరిగణించాలి.

9. సమాచారం అభ్యర్థించడానికి దరఖాస్తు విధానం ఏమిటి?

జ: 1. రాతపూర్వకంగా లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా ఇంగ్లీష్ లేదా హిందీలో లేదా ప్రాంతం యొక్క అధికారిక భాషలో, పిఐఓకు, కోరిన సమాచారం యొక్క వివరాలను పేర్కొనండి. 2. సమాచారం కోరే కారణం ఇవ్వవలసిన అవసరం లేదు; 3. సూచించిన విధంగా ఫీజు చెల్లించండి (దిగువ దారిద్ర్యరేఖకు చెందినవి కాకపోతే).

10. సమాచారం పొందడానికి కాలపరిమితి ఎంత?

జ: 1. దరఖాస్తు చేసిన తేదీ నుండి 30 రోజులు 2. ఒక వ్యక్తి యొక్క జీవితం మరియు స్వేచ్ఛకు సంబంధించిన సమాచారం కోసం 48 గంటలు 3. సమాచారం కోసం దరఖాస్తు అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్కు ఇవ్వబడితే, పైన పేర్కొన్న ప్రతిస్పందన సమయానికి 5 రోజులు చేర్చబడతాయి. అధికారి. 4. మూడవ పక్షం యొక్క ఆసక్తులు చేరితే కాలపరిమితి 40 రోజులు (గరిష్ట వ్యవధి + ప్రాతినిధ్యం వహించడానికి పార్టీకి ఇచ్చిన సమయం). 5. పేర్కొన్న వ్యవధిలో సమాచారాన్ని అందించడంలో వైఫల్యం నిరాకరించబడినది.

11. ఫీజు ఎంత?

జ: 1. సూచించవలసిన దరఖాస్తు రుసుము సహేతుకంగా ఉండాలి. 2. మరిన్ని ఫీజులు అవసరమైతే, ఆ సంఖ్య ఎలా వచ్చిందో లెక్కల వివరాలతో వ్రాతపూర్వకంగా తెలియజేయాలి; 3. తగిన అప్పీలేట్ అథారిటీకి దరఖాస్తు చేయడం ద్వారా దరఖాస్తుదారుడు ౹ా×ూ వసూలు చేసే ఫీజులపై నిర్ణయం తీసుకోవచ్చు; 4. దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న వ్యక్తుల నుండి ఎటువంటి రుసుము వసూలు చేయబడదు 5. ౹ా×ూ నిర్దేశించిన కాలపరిమితిని పాటించడంలో విఫలమైతే దరఖాస్తుదారుడు ఉచితంగా సమాచారాన్ని అందించాలి.

12. తిరస్కరణకు కారణం ఏమిటి?

జ: 1. ఇది బహిర్గతం నుండి మినహాయింపు ద్వారా కవర్ చేయబడితే. (ా.8) 2. ఇది రాష్ట్రం కాకుండా వేరే వ్యక్తి యొక్క కాపీరైట్‌ను ఉల్లంఘిస్తే. (ఎస్ .9)

13. బహిర్గతం చేయడానికి ఏది తెరవలేదు?

జ: కిందివి బహిర్గతం నుండి మినహాయించబడ్డాయి ఖి.8)ి 1. సమాచారం, బహిర్గతం భారతదేశ సార్వభౌమత్వాన్ని మరియు సమగ్రతను, రాష్ట్ర భద్రత, వ్యూహాత్మక, శాస్త్రీయ లేదా ఆర్థిక ప్రయోజనాలను, విదేశీ రాష్ట్రంతో సంబంధాన్ని లేదా ప్రేరేపించడానికి దారితీస్తుంది. ఒక నేరం 2. ఏదైనా న్యాయస్థానం లేదా ట్రిబ్యునల్ ప్రచురించడాన్ని స్పష్టంగా నిషేధించిన సమాచారం లేదా బహిర్గతం చేయడం కోర్టు ధిక్కారం కావచ్చు; 3. సమాచారం, వీటిని బహిర్గతం చేయడం పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభ యొక్క ప్రత్యేక హక్కును ఉల్లంఘిస్తుంది; 4. వాణిజ్య విశ్వాసం, వాణిజ్య రహస్యాలు లేదా మేధో సంపత్తితో సహా సమాచారం, బహిర్గతం మూడవ పక్షం యొక్క పోటీ స్థానానికి హాని కలిగిస్తుంది, సమర్థవంతమైన అధికారం సంతృప్తి చెందకపోతే తప్ప, పెద్ద ప్రజా ప్రయోజనం అటువంటి సమాచారాన్ని బహిర్గతం చేయమని హామీ ఇస్తుంది; 5. ఒక వ్యక్తి తన విశ్వసనీయ సంబంధంలో అందుబాటులో ఉన్న సమాచారం, సమర్థవంతమైన అధికారం సంతృప్తి చెందకపోతే తప్ప, పెద్ద ప్రజా ప్రయోజనం అటువంటి సమాచారాన్ని బహిర్గతం చేయమని హామీ ఇస్తుంది; 6. విదేశీ ప్రభుత్వం నుండి విశ్వాసంతో పొందిన సమాచారం; 7. సమాచారం, వీటి యొక్క బహిర్గతం ఏదైనా వ్యక్తి యొక్క జీవితానికి లేదా శారీరక భద్రతకు అపాయం కలిగిస్తుంది లేదా చట్ట అమలు లేదా భద్రతా ప్రయోజనాల కోసం విశ్వాసంతో ఇచ్చిన సమాచారం లేదా సహాయం యొక్క మూలాన్ని గుర్తిస్తుంది; 8. నేరస్థులపై దర్యాప్తు లేదా భయం లేదా విచారణ ప్రక్రియకు ఆటంకం కలిగించే సమాచారం; 9. మంత్రులు, కార్యదర్శులు మరియు ఇతర అధికారుల కౌన్సిల్ యొక్క చర్చల రికార్డులతో సహా క్యాబినెట్ పత్రాలు; 10. వ్యక్తిగత సమాచారానికి సంబంధించిన సమాచారం, బహిరంగ కార్యకలాపాలకు లేదా ఆసక్తికి ఎటువంటి సంబంధం లేదు, లేదా ఇది వ్యక్తి యొక్క గోప్యతపై అనవసరమైన దండయాత్రకు కారణమవుతుంది; 11. పైన పేర్కొన్న ఏవైనా మినహాయింపులు ఉన్నప్పటికీ, బహిర్గతం చేయడంలో ప్రజల ఆసక్తి రక్షిత ప్రయోజనాలకు హానిని అధిగమిస్తే, ప్రజా అధికారం సమాచారాన్ని పొందటానికి అనుమతించవచ్చు.

14. ౹ా×ూ యొక్క విధులు ఏమిటి?

జ: లి ౹ా×ూ సమాచారం కోరే వ్యక్తుల నుండి మరియు అభ్యర్థనను వ్రాతపూర్వకంగా చేయలేన చోట, వ్యక్తికి సహేతుకమైన సహాయం అందించడానికి, వ్రాతపూర్వకంగా తగ్గించడానికి. లి అభ్యర్థించిన సమాచారం మరొక ప్రజా అధికారం యొక్క పనితీరుతో దగ్గరి సంబంధం కలిగి ఉంటే, ౹ా×ూ 5 రోజుల్లోపు, ఆ ఇతర ప్రజా అధికారానికి అభ్యర్థనను బదిలీ చేసి, దరఖాస్తుదారునికి వెంటనే తెలియజేయాలి. లి౹ా×ూ తన / ఆమె విధులను సక్రమంగా నిర్వర్తించటానికి మరే అధికారి సహాయం తీసుకోవచ్చు.

లి౹ా×ూ, ఒక అభ్యర్థన అందిన తరువాత, సాధ్యమైనంత త్వరగా, మరియు ఏదైనా సందర్భంలో, అభ్యర్థన అందిన 30 రోజులలోపు, సూచించిన ఫీజు చెల్లింపుపై సమాచారాన్ని అందించండి లేదా ఏదైనా అభ్యర్థనను తిరస్కరించండి ా.8 లేదా ా.9 లో పేర్కొన్న కారణాలు. లి ఒక వ్యక్తి యొక్క జీవితం లేదా స్వేచ్ఛకు సంబంధించిన సమాచారం కోసం, అభ్యర్థన అందిన నలభై ఎనిమిది గంటలలోపు అదే అందించబడుతుంది. లి పేర్కొన్న వ్యవధిలో అభ్యర్థనపై నిర్ణయం ఇవ్వడంలో ౹ా×ూ విఫలమైతే, అతను అభ్యర్థనను తిరస్కరించినట్లు భావించబడుతుంది. లి ఒక అభ్యర్థన తిరస్కరించబడినప్పుడు, ౹ా×ూ అభ్యర్థితో కమ్యూనికేట్ చేయాలి - (ఱ) అటువంటి తిరస్కరణకు కారణాలు, (ఱఱ) అటువంటి తిరస్కరణకు వ్యతిరేకంగా అప్పీల్‌కు ప్రాధాన్యత ఇవ్వబడిన కాలం మరియు (ఱఱఱ) అప్పీలేట్ యొక్క వివరాలు అధికారం. లి౹ా×ూ పబ్లిక్ అథారిటీ యొక్క వనరులను అసమానంగా మళ్లించకపోతే లేదా ప్రశ్న యొక్క రికార్డు యొక్క భద్రత లేదా సంరక్షణకు హానికరంగా ఉంటుంది తప్ప అది కోరిన రూపంలో సమాచారాన్ని అందిస్తుంది. లి పాక్షిక ప్రాప్యతను అనుమతిస్తే, ౹ా×ూ దరఖాస్తుదారునికి ఒక నోటీసు ఇవ్వాలి, తెలియజేస్తూ: లి అభ్యర్థించిన రికార్డులో కొంత భాగం, బహిర్గతం నుండి మినహాయింపు పొందిన సమాచారాన్ని కలిగి ఉన్న రికార్డును విడదీసిన తరువాత, అందించబడుతోంది; లి వాస్తవానికి సంబంధించిన ఏదైనా భౌతిక ప్రశ్నపై కనుగొన్న వాటితో సహా, నిర్ణయానికి కారణాలు, ఆ అన్వేషణలు ఆధారపడిన విషయాలను సూచిస్తాయి; లి నిర్ణయం ఇచ్చే వ్యక్తి పేరు మరియు హోదా; లి అతను లేదా ఆమె లెక్కించిన ఫీజుల వివరాలు మరియు దరఖాస్తుదారు జమ చేయవలసిన రుసుము మొత్తం; మరియు లి అతని లేదా ఆమె హక్కులు సమాచారంలో కొంత భాగాన్ని బహిర్గతం చేయకపోవడం, వసూలు చేసిన రుసుము మొత్తం లేదా యాక్సెస్ యొక్క రూపానికి సంబంధించిన నిర్ణయాన్ని సమీక్షించడానికి సంబంధించి. లి కోరిన సమాచారం మూడవ పక్షం ద్వారా సరఫరా చేయబడితే లేదా ఆ మూడవ పక్షం గోప్యంగా భావిస్తే, ౹ా×ూ అభ్యర్థన అందిన 5 రోజులలోపు మూడవ పార్టీకి వ్రాతపూర్వక నోటీసు ఇవ్వాలి మరియు దాని ప్రాతినిధ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. లి మూడవ పార్టీకి అటువంటి నోటీసు అందిన తేదీ నుండి 10 రోజులలోపు ౹ా×ూ ముందు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఇవ్వాలి.

15. మూడవ పార్టీలు ఎవరు?

జ: మూడవ పక్షం అంటే పౌరుడు కాకుండా సమాచారం కోసం అభ్యర్థన చేసే వ్యక్తి మరియు ప్రజా అధికారాన్ని కలిగి ఉంటుంది. మూడవ పక్షాలు దరఖాస్తులు మరియు అప్పీళ్లకు సంబంధించి విచారణకు హక్కును కలిగి ఉన్నాయి.

16. అప్పీలేట్ అధికారులు ఎవరు?

జ: 1. మొదటి అప్పీల్: నిర్ణీత కాలపరిమితి గడువు ముగిసినప్పటి నుండి లేదా నిర్ణయం అందిన 30 రోజులలోపు సంబంధిత పబ్లిక్ అథారిటీలోని పిఐఓకు ర్యాంక్‌లో ఉన్న అధికారికి మొదటి విజ్ఞప్తి (ఆలస్యం తగినంత ఉంటే అప్పీలేట్ అథారిటీ క్షమించవచ్చు కారణం చూపబడింది). 2. రెండవ అప్పీల్: సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ లేదా స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్కు రెండవ అప్పీల్, నిర్ణయం ఇచ్చిన తేదీ నుండి 90 రోజులలోపు లేదా మొదటి అప్పీలేట్ అథారిటీ చేత చేయబడి ఉండాలి. (తగిన కారణం చూపబడితే ఆలస్యం కమిషన్ చేత క్షమించబడవచ్చు). 3. ౹ా×ూ ల నిర్ణయానికి వ్యతిరేకంగా మూడవ పార్టీ అప్పీల్ మొదటి అప్పీలేట్ అథారిటీకి 30 రోజుల్లోపు దాఖలు చేయాలి; మరియు, మొదటి అప్పీల్‌పై నిర్ణయం తీసుకున్న 90 రోజుల్లో, రెండవ అప్పీలేట్ అధికారం అయిన తగిన సమాచార కమిషన్ ముందు. 4. సమాచారం నిరాకరించడం౹ా×ూ తో అబద్ధమని నిరూపించే భారం. 5. మొదటి అప్పీల్ రసీదు చేసిన తేదీ నుండి 30 రోజులలోపు పారవేయబడుతుంది. అవసరమైతే కాలం 15 రోజులు పొడిగించవచ్చు. (ఎస్ .19)

17. ప్రజా అధికారం యొక్క బాధ్యతలు ఏమిటి?

జ:కమిటీలు మరియు ఇతర సంస్థలు దానిచే ఏర్పాటు చేయబడిన ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులను కలిగి ఉంటాయి. అదనంగా, వీటి సమావేశాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా, లేదా అలాంటి సమావేశాల నిమిషాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా అనే సమాచారం 9. దాని అధికారులు మరియు ఉద్యోగుల డైరెక్టరీ 10. దాని ప్రతి అధికారులు మరియు ఉద్యోగులు అందుకున్న నెలవారీ వేతనం, దాని నిబంధనలలో అందించిన పరిహార వ్యవస్థతో సహా 11. దాని ప్రతి ఏజెన్సీకి కేటాయించిన బడ్జెట్, అన్ని ప్రణాళికల వివరాలు, ప్రతిపాదిత ఖర్చులు మరియు పంపిణీపై నివేదికలను సూచిస్తుంది 12. కేటాయించిన మొత్తాలతో సహా సబ్సిడీ కార్యక్రమాల అమలు విధానం మరియు అటువంటి కార్యక్రమాల వివరాలు మరియు లబ్ధిదారులు 13. రాయితీలు, అనుమతులు లేదా అధికారం పొందినవారి వివరాలు 14. అందుబాటులో ఉన్న, లేదా కలిగి ఉన్న సమాచారం యొక్క వివరాలు,

18. రూల్ మేకింగ్ పవర్ ఎవరికి ఉంది?

జ: ఎస్ 2 (ఇ) లో నిర్వచించిన విధంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కాంపిటెంట్ అథారిటీ సమాచార హక్కు చట్టం, 2005 లోని నిబంధనలను అమలు చేయడానికి నియమాలను రూపొందించే అధికారాలను కలిగి ఉన్నాయి.

డా. కొర్ర కిషన్ నాయక్
తెలంగాణ రాష్ట్ర సామజిక ఆర్టీఐ కర్త
ఫోన్ నెం : 9885122005



# పూర్తి గీతాన్ని ఆలపించాలన్న కేంద్రం నిర్ణయాన్ని స్వాగతించాలి

ఇప్పటివరకు మనం పాడుతున్న వందేమాతరం గీతం సగమేనని తెలుసా?... అయితే పూర్తి గీతం ఎలా ఉంటుందో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తన ట్వీట్ లో పంచుకున్నారు. వందేమాతరం' పూర్తి గీతాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు పాడిన సగం గీతం బానిసత్వానికి నిదర్శనమని, ఈ దుస్థితిని మార్చి పూర్తి 'వందేమాతరం' గీతాన్ని ఆలపించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిఒక్కరూ సమర్థించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విజయసాయి తన అభిప్రాయాన్ని వివరిస్తూ, "విదేశీ పాలకులు వెళ్లిపోయినా, విదేశీ మతాలు మన మధ్యే మిగిలిపోయాయి. అవి మన సంస్కృతిపై పరిపాలన చేయాలని చూస్తున్నాయి. భారతదేశంలో పుట్టిన మనకు మనసు ఉండదా? ఇప్పటికీ బానిసత్వపు సంకెళ్లేనా?" అని ప్రశ్నించారు. గత 120 సంవత్సరాలుగా విదేశీ మతాల వారు ఏమనుకుంటారోనన్న భయంతోనే సగం 'వందేమాతరం' గీతాన్ని పాడామా..? అని ఆయన నిలదీశారు. "మన జాతీయ గేయంలో మన అమ్మవార్ల పేర్లు ఉండకూడదా?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని మార్చి, పూర్తి 'వందేమాతరం' గీతాన్ని పాడాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలని విజయసాయిరెడ్డి కోరారు.

# వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారింది

దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ, మండలి వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెబుతున్నారని, 2020- 2021 ఏడాది క్యూ-4 పెండింగ్ 683.1 కోట్లు, 2023-24 క్యూ-2, క్యూ-3, క్యూ-4 బకాయిలు 1753.98 కోట్లు, 2023-24 ఏడాది గమనిస్తే ఎంటీఎఫ్ ఎరియర్లు సుమారు రూ.895 కోట్లు బకాయిలు పెట్టారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించినట్లు సభ్యులు చెబుతున్నారని, ప్రభుత్వం మారే సమయంలోనూ రూ.645 కోట్ల బకాయిలు చెల్లించలేదని అన్నారు. తాను ఈ విషయాలను పూర్తి ఆధారాలతో చెబుతున్నానని లోకేశ్ అన్నారు. విద్యాశాఖ మంత్రిగా మాట్లాడేందుకు తనకు హక్కు ఉందని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపై బొత్స స్పందిస్తూ, వైసీపీ హయాంలో రూ.4 వేల కోట్ల బకాయిలు లేవని, రెండు వాయిదాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ ప్రభుత్వం ఇంటర్ విద్యను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు చెప్పారు.

వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం

వైసీపీ వాకౌట్ చేయడంపై నారా లోకేశ్ స్పందించారు. "నిజాలు చేదుగా ఉంటాయి. వైసీపీ సభ్యులు అబద్ధాలు చెప్పి బయటకు వెళుతున్నారు. ఇంటర్ విద్యపై దృష్టి పెట్టడం లేదంటున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 70 వేల మంది విద్యార్థులు పెరిగారు. అదీ ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి. వైసీపీ ఐదేళ్ల కాలంలో కనీసం పుస్తకాలు, బ్యాగ్స్ ఇవ్వలేదు. మధ్యాహ్న భోజనం రద్దు చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదు. మేం ఇంటర్ లో మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించాం. పుస్తకాలు ఇస్తున్నాం. టెన్త్, ఇంటర్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నాం. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్. ఈ తలుపు నుంచి వెళతారు. హాయిగా టీ తాగి ఆ తలుపు నుంచి వస్తారు" అని ఎద్దేవా చేశారు. చిత్తశుద్ధి ఉంటే వైసీపీ మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే సమాధానం ఇస్తున్నామని అన్నారు. సమస్యలు లేవని మేం చెప్పడం లేదన్నారు. వాటిని వినడానికి అలాగే పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. పరదాలు కట్టుకుని తాము తిరగడం లేదని మంత్రి లోకేశ్ అన్నారు. ఇప్పుడు అసెంబ్లీకి ముఖ్యమంత్రి వస్తుంటే ప్రజలు నవ్వుతూ చేతులు ఊపుతున్నారని, గత ముఖ్యమంత్రి మాత్రం రోడ్లపై 3వేల మంది పోలీసులను పెట్టేవారని ఎద్దేవా చేశారు. నాడు యుద్ధవాతావరణం ఉండేదని అన్నారు. ఇప్పుడు ప్రజలు ప్రశాంతంగా, హాయిగా తిరగగలుగుతున్నారని, ఇదీ తమ చిత్తశుద్ధి అన్నారు. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని, విపక్ష నేతను పిలిపించాలని అన్నారు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరం అయ్యారని విమర్శించారు. ప్రశ్నించే హక్కు తనకు ఉందని, వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.